RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక : 102 మంగళవారం ఫిబ్రవరి4 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# సూర్యాపేట లో జోరు గా రిజిస్ట్రేషన్ ల దందా ..!

**-సూర్యాపేట లో రిజిస్ట్రేషన్ అంటే చాలా ఖరిదైనా పని...?**

**- ఏ భూమికి ఐనా రిజిస్ట్రేషన్ తథ్యం ..!**

**-సీలింగ్, అసైండ్ ల్యాండ్ అంటూ ఏ భూమి ఐనా రిజిస్ట్రేషన్ ..?**

**-ఎన్నో అక్రమ రిజిస్ట్రేషన్ లకు అడ్డాగా సూర్యాపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ..?**

**- డాక్యుమెంట్ రైటర్ల చేతిలో సబ్ రిజిస్టర్ ..?**

**-వసూళ్లకు అడ్డగా మారిన సూర్యాపేట రిజిస్ట్రేషన్ కార్యాలయం..?**

**-పూర్తి ఆదారాలతో " మన ప్రజా ప్రతినిధి దినపత్రిక" లో వరుస సంచలనాత్మక కథనాలు**




స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 2 ఫిబ్రవరి : రిజిస్ట్రేషన్ శాఖ రోత పుట్టించే శాఖగా తయారైంది. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లదే హవా వారు ఎంత చెబితే అంత నడవడాల్సిందే కాదు అని నేరుగా వెళితే అంతే గతి ఆ పని కాదు కథ ఏ పని కాకుండ అవ్వకుండా చెయ్యడమే అధికారులు తీరు. వివరాల్లోకెళ్తే సూర్యాపేట సబ్ రిజిస్టార్ కార్యాలయం వసూళ్లకు అడ్డాగా మారింది. అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు తిలా పాపం తలా పిడికెడు అనేలా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకునే వారికి ఒక రేటు, పంచ కట్టు అమాయకులకు ఒక రెటులా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకొని ఎవరైనా కార్యాలయానికి వస్తే ఆ కార్యాలయ సిబ్బంది చేసే మర్యాదలు చూస్తే మతి పోవాల్సిందే. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లు పెట్టిన రేటుకే కట్టుబడి వుండాల్సిందే. డాక్యుమెంట్ రైటర్లు నుంచి ఒక డాక్యుమెంట్ సబ్ రిజిస్ట్రార్ చేతికి చేరింది అంటే ఆ డాక్యుమెంట్ వాస్తవమా? కాద? అనేది కూడ చూడరు ఫటా ఫట్ పని జరిగిపోతుంది. కార్యాలయం మాటున దుకాణాలతో కల కల




లాడుతూ ఆన్లైన్ లొసుగుల తో వివాదం ఉంటే ఓ రేటు లేకుంటే మరో రేటు బహిరంగంగానే ఫిక్స్ చేసుకుంటూ పని చేస్తుంటారు. ఇదంతా ఇలా వుంటే సబ్ రిజిస్ట్రార్ ఓ రూల్ కూడ పెట్టుకున్నారు అని బహిరంగ చర్చించుకోవడం అక్కడ విశేషం. సబ్ రిజిస్టర్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తిప్పలు తప్పవు . కార్యాలయంలో అంతా అవినీతే ? కార్యాలయం సిబ్బంది సైతం భారీగా చేతివాటం చూపించడం అంతా మా ఇష్టం అన్న వ్యవధిలో ఇంత అవినీతి నడుస్తున్న కూడ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేపడుతున్నారు. ప్రజలు తమ భూ స్థలాన్ని వ్యవస్థలో అత్యంత పటిష్టమైన స్థిరాస్తి భద్రత కోసం ఏర్పాటు చేయబడిన విధానం రిజిస్ట్రేషన్ విధానం. ఈ రిజిస్ట్రేషన్ విధానంలో ఓ వ్యక్తి తనకంటూ వున్న సొంత అస్తిని ప్రభుత్వ రాజముద్రతో సగర్వంగా తనదంటూ చెప్పుకునేందుకు చేయబడిన ఈ రిజిస్ట్రేషన్ విధానంలో తన భూమి రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ ఈ భూమి నాది అంటూ రిస్జిస్ట్రేషన్ కొరకు వస్తె ఇది లేదు అది లేదు అంటూ చిరాకు పడుతుంటారు. ముడుపులు చెల్లించినట్లయితే ఒకలాగా లేనిచో మరోలాగా వ్యవహరించడం ఇక్కడ విశేషం. అది ఏమి తెలవని అభాగ్యులు వారి చెప్పే ప్రాసెస్ తెలవదు అంటు మబ్బుగా చూసి అయ్యా మీరు ఏం అయినా చేయండి అన్నది మొదలు ప్రభుత్వానికి సంబంధించిన పలు పన్నులు చెల్లించినప్పటికీ డాక్యుమెంట్ చార్జెస్ అని అది తక్కువ అయింది ఇది తక్కువ అయింది అని ముచ్చేమటలు పెట్టిస్తారు. నిస్సహాయతలో వున్న ఆ బాధితులు తప్పక కార్యాలయ సిబ్బందికి సైతం ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. అదే ఎవరైనా వెంచర్ యజమాని వస్తే మాత్రం గంటలు గంటలుగా కూర్చో పెట్టుకొని పనులు చక చక చేసి తనదేనంటూ చేసి పంపుతారు. రాజ్యాంగంలో అందరూ సమానులే అని మరి ఇంకెప్పుడు గుర్తిస్తారో. రిజిస్ట్రేషన్ శాఖకి రోత పుట్టిస్తున్నారని, ప్రభుత్వానికి తలంపులు తెచ్చేలా సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం వసూళ్లు దందా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ( వేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 2 లో అక్రమవసూళ్ళ వివరాలు త్వరలో మీ ముందుకు )

# శ్రీవాణి స్కూల్లో వసంత పంచమి వేడుకలు







మనప్రజాప్రతినిధి//శ్రీ వాణి స్కూల్, సిద్దిపేట:సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా శ్రీ వాణి స్కూల్ భారత్ నగర్ లో సరస్వతి అమ్మవారికి పూజ ,గణపతి పూజ,కుంకుమార్చన , అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. సత్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజున మా పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే ప్రయోజకులవుతారని తల్లిదండ్రులకు నమ్మకం. అనంతరం విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు , విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.